గురువంటే ఎవరు?

(శ్రీరామ కృష్ణప్రభ - ఆగష్టు1999)

గురువు శిష్యునికి రెండు పద్ధతులతో బోధన చేయవచ్చు.

మొదటిది ఆత్మ కేంద్ర పద్ధతి అంటే - ఆత్మను గురించి విచారించడం.

రెండవ పద్ధతి - జగత్తును గురించి విచారణ

మొదటిది సబ్జక్టిన్", రెండవది ఆబ్జెక్టివ్, సబ్జెక్టివ్ లేదా ఆత్మను. గురించి విచారణ " నేను ఎవరిని, నా స్వరూపం ఏమిటి?' అని విచారణ చేయడం . ఏదైతే మార్పు చెందుతుందో ఆ ప్రాకృతం నేను కాదు. ఎందుచేతనంటే ఈ పరివర్తన శీలమైనదానికి

'జ్ఞాతను' అయివుండే వాడను నేను. ఈ పరివర్తన శీలమైన దానికి జ్ఞాతని అయినప్పుడు నా 'సత్తు' పరివర్తన శీలమైన దానికంటే భిన్నమైనదీ, పరిణామరహిత మైనదై ఉండాలి ఈ పరిణామ శీలమైన దాని వెనుక ఏ పరిమాణ వస్తువు వుందో అదే పరిణామ శీలానికి జ్ఞాత అవుతుంది. విచారణ ద్వారా దాన్నే మనం పటుకోవాలి. అప్పుడు క్రమంగా నాపై ఆరోపించబడ్డ గుణాలు దూరమవుతాయి.

శుద్ధమైన 'నేను ఒక్కటే మిగులుతుంది.

- రెండో పద్ధతి

రెండో పద్ధతిలో జగత్ విచారణ చేస్తూ చేస్తూ సద్వస్తువును చేరుకోవాలి. ఇక్కడ జగత్తు అంటే - జ్ఞానేంద్రియాల యొక్క విషయ పదార్థాలు.

ఎప్పుడు వాటిని మనం అనుభవిస్తామో అపుడు అణువుల కలయిక ద్వారా విషయపదార్థాలు (వస్తువులు) ఏర్పడతాయని మనకు తెలుస్తుంది. ఈ కలయికను మనం ఎలా తెలుసుకోవాలీ అంటే బుద్ధి ద్వారానే తెలుసుకోవాలి. బుద్ధిని ఏవిధంగా తెలుసుకోవాలి అంటే అత్మ ద్వారా ఆ ఆత్మ స్వయం ప్రకాశం. ఈ విధంగా వస్తు విచారణ చేస్తే ఆత్మను చేరుకోవచ్చు.

శిష్యుని లక్షణాలు :- గురువుకు ఏ విధమైన లక్షణాలు అవసరమో అలాగే శిష్యునికి కూడా కొన్ని అర్హతలు అవసరం. అప్పుడే గురుని ఉపదేశం ఫలవంత మవుతుంది. అవి పవిత్రత, గురుని పట్ల విధేయత, ఆయన బోధయందు ప్రగాఢ విశ్వాసం - ఈ మూడు ప్రధాన గుణాలు శిష్యునిలో ఉండాలి.

దుర్లభం త్రయమేవైత దైవానుగ్రహేతుకమ్ |

మనుష్యత్వం ముముక్షత్వం మహాపురుష సంశ్రయః ॥వివేక చూడామణి-3 ॥

మనుషత్వం, మోక్షం పొందాలనే కోరిక, మహాత్ములతో (సజ్జనులతోడి) సాంగత్యం అనే మూడూ భగవత్ కృపవల్ల మాత్రమే లభ్యమవుతాయి .

మొదటిది నరజన్మ " జంతూనాం నరజన్మ దుర్లభం " (వివేక చూడామణి, 2) మన ధార్మికశాస్త్రాల ప్రకారం నరజన్మ దుర్లభం. అనేక జన్మల తరువాత మనుష్య జన్మ ప్రాప్తిస్తుంది. మరలా మనుషులుగా జన్మించిన అందరూ తత్వం (తమ నిజ స్వరూపం) తెలుసుకోవడానికి ఉత్సాహం చూపించరు వారు మోక్షాన్ని కోరుకోరు. మోక్షేచ్ఛ ఉంటే వారు ఒక అడుగు ముందుకు వేసి నట్లవులకుంది. తరువాత మహాత్ముల సాంగత్యం గురించి, ఎవరైతే ముక్తి మార్గాన్ని తెల్పగలరో వారే మహాత్ములు, యోగ్యపురుషులు, మహాత్ముల సాంగత్యం అంటే కేవలం వారి దగ్గర నివసించడం కాదు. వారి ఆదర్శాలను నిజజీవితంలో ఆచరించడానికి ప్రయత్నించడమే. స్వామి

శారదా నందజీ మహరాజ్ (శ్రీరామ కృష్ణుల ప్రత్యక్ష శిష్యులు) మాటల సందర్భంలో ఒకసారి ఇలా అన్నారు. “ ఠాకూర్ (శ్రీరామకృష్ణులు, దక్షిణేశ్వరంలో ఉన్నప్పుడు ఇరుగు పొరుగువారు తరచూ ఆయన సాంగత్య భాగ్యాన్ని పొందే వారు. అంతేకాదు భవతారిణీ కాళీదేవి ఆలయం పని మనుషులు నిత్యమూ ఆయనను చూస్తూ ఉండేవారు. అయినా వారి జీవితాలలో ఏ విధమైన మార్పులు కలిగినట్లు మేము వినలేదు. "
సాంగత్యం అంటే కేవలం దగ్గరగా నివసించడం కాదు. గురువు ఆదర్శాలను హృదయ పూర్వకంగా స్వీకరించి వాటిని ఆచరణలో పెట్టే సామర్థ్యం అవసరం; అలా చేయకపోతే మనకేమా అవ్వదు. అందుచేత అతడు (శిష్యుడు) సాధన చతుష్టయ సంపన్నుడు. శ్రద్ధ
ఆస్థిక్య బుద్ధి కలిగినవాడై ఉండాలి.
'గురువు ఎవరికి బ్రహ్మవిద్య ఉపదేరిస్తారు?
శ్రీ శంకరుల ఉవాచ
'ప్రశాంత చిత్తాయ జితేంద్రియాయ చ
ప్రహీణ దోషాయ యథోక్తకారిణే||
గుణాన్విలాయానుగతాయ సర్వదా ప్రదేయమేతత్
సతతం ముముక్షవే ॥
(ఉపదేశ సాహస్రి), పార్థివ ప్రకరణ 72)
ప్రశాంత చిత్తుడు, జితేంద్రియులకు, కామక్రోధాది దోష రహితుడు, ఏకాగ్ర మనస్సుతో ముక్తిని కోరుకునే వాడూ అయిన వ్యక్తికే గురువు బ్రహ్మవిద్యను ఉపదేశించాలి.

గురుని అర్హతలు:-

మరి ఇంతకీ గురువంటే ఎవరు?ఆయనకు ఉండవలసిన లక్షణాలు ఏమిటనే కుతూహలం మనకు కలగవచ్చు. ఆయన ధర్మశాస్త్రాలు తెలిసినవాడూ, బ్రహ్మ నిష్ఠుడూ అయివుండాలి. ఆయన ఆచరణ శాస్త్ర సమ్మతంగా ఉండాలి. నిస్వార్థపరుడై శిష్యుని పట్ల కేవలం కరుణాదృష్టితో అతని అజ్ఞాన తిమిరాన్ని తొలగించే ఉపాయాన్ని బోధించాలి . 'శ్రోత్రియ' 'బ్రహ్మనిష్ట ' ఈ రెండూ పదాలనూ గురువును గురించి చెబుతారు.
'శ్రోత్రియుండు' అంటే శాస్త్రజ్ఞానం కలవాడు. శాస్త్ర జ్ఞానం లేక పోతే అతనికి సత్యం బోధపడదు.
ఇక బ్రహ్మనిష్ఠుడు' కాకపోతే సంశయం తొలగదు. వ్యావహారిక జీవనంలో అధ్యాపకునికీ, ఆధ్యాత్మిక జీవితంలో గురువుకూ చాలా వ్యత్యాసం ఉంది. వ్యావహారిక జీవనంలో అధ్యాపకుని నడవడి ఎటు
వంటిది అనేది పట్టించుకోత పోయినా ఫరవాలేదు. అయితే ఆధ్యాత్మిక జీవితంలో గురువు తప్పక
" శ్రోతియో అప్రజన్ అకామతః” (వివేక చూడామణి-33) అయివుండాలి. అంటే పండితుడు (విద్వాంసుడు) పాపరహితుడు, కోరికలు లేనివాడు, నిస్వార్థపరుడైన వ్యక్తి గురువు లేక సద్గురువు అవ్వటానికి అర్హుడు. పవిత్ర జీవనమే ఆధ్యాత్మిక జీవితానికి ముఖ్యమైన లక్షణం. సాధన పథంలో వెళ్ళడానికి ఎవరి నుంచి సహాయాన్ని పొందుతామో ఆయననే గురువు అని పిలవవచ్చు. సామాన్య గురువు, మరియు బ్రహ్మ జ్ఞాని అయిన గురువు ఒకే విధంగా ఉపయోగపడతారా? లేదు. అది సాధ్యం కాదు.. ఎవరయితే తన అంతర్ హృదయం నుంచి అందరికీ ప్రేరణ ఇస్తారో ఆయనే నిజమైన గురువు.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురురేవ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమఃII(గురు గీత 6)II

ఇక్కడ గురుశబ్ద - తాత్పర్యం ఎవరు ఈశ్వరుడో ఆయనే గురువని . శ్రీ రామకృష్ణ దేవులు ఈ విధంగా చెప్పేవారు: "సచ్చిదానందమే గురు రూపంలో ఉంది. మానవగురువు నుంచి ఎవరైనా దీక్ష తీసు కుంటే ఆయనను మానవునిగా భావిస్తే ఏమి అవ్వదు. ఆయనను సాక్షాత్తు ఈశ్వరుడుగా భావించాలి. అప్పుడే మంత్రం పై విశ్వాసం ఏర్పడుతుంది.

(శ్రీరామ కృష్ణ కథామృతం)

ఇష్ట దైవం పై ఏ విధమైన భక్తి ఉందో అదే విధమైన భక్తిని గురువుపై నెలకొల్పాలి. ఉపనిషత్తులో ఈ విధంగా చెప్ప బడింది .

యస్యదేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ ,
తస్యైతే కథితా హ్యర్థ ప్రకాశంతే మహాత్మనః ॥
(శ్వేతాశ్వతరోపనిషత్తు - 23)

ఎవరికి ఇష్టదైవం పై పరాభక్తి ఉందో, అదే విధమైన భక్తి గురువు పైన వుందో , అతనికే తత్వం బోధ పడుతుంది.

సాధారణంగా మనకు ఇష్టదేవతపై సరైన అవగాహన ఉండదనే కారణంగానే ఒక బాహ్య గురువు సహాయం ద్వారా ఇష్టదేవతను అన్వేషణ చేస్తాం. శిష్యుణ్ణి ఏ విధమైన మార్గంలో సాధన చేయించాలో ఏ గమ్యానికి అతనిని చేర్చాలో గురువులకు తెలుసు. అందుచేతే సహాయకునిగా గురువు ఆవశ్యకత ఉంది 'ఒకసారి గురువును ఎన్నుకున్న తరువాత అయనను హృదయ పూర్వకంగా అంగీకరించాలి. ఆయనపై గాఢ నమ్మకం ఉండాలి. శ్రద్ధా సంపన్నుడై ఉండాలి.

లేకపోతే మనస్సు స్థిరంగా ఉండదు. చంచలం, సంశయగ్రస్తం అవుతుంది' శ్రీఅని శ్రీ రామ కృష్ణ శిష్యులు చెప్పేవారు.

బంధన భావన లేనప్పుడు మోక్ష ఆకాంక్ష తలెత్తదు. అందుచేతే మనం బంధంలో ఉన్నామనే భావన అవసరం . ఈ ప్రపంచంలో చాలామంది జనులకు ఈ విధమైన భావన లేదు. 'భగవద్గీత'లో భగవానుడు చెప్పినట్లు

" మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే |

యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ||భగవద్గీత 7-3 ||

వేల మనుషుల్లో ఎవరో ఒక్కరు మోక్షలాభం కోసం ప్రయత్నిస్తారు మరలా వేలాది జిజ్ఞాసువుల్లో అరుదుగా ఎవరో ఒక దైవ సాక్షాత్కారం పొందవచ్చు. సామాన్యులు ప్రపంచంలో సుఖ, సంతోషాలు కాంక్షిస్తారు. కృష్ణ భగవానుడు 'అనిత్యం అసుఖం లోకం' (గీత-9.32) ఈ ప్రపంచం అనిత్యం, దుః ఖమయం అని చెప్పాడు. అయినప్పటికీ మనకు ఈ అవగాహన ఉండదు. మనం బాగానే ఉన్నామనుకొంటాం. మన దుఃఖం గురించి మనకు అవగాహన లేదు. "చెరువులో జాలరి వలను వేశాడు. అవలలో చిక్కుకున్న చేపలలో కొన్నిటికి తాము బద్ధులమైనట్లు తెలియదు. అవి వల లోపల బురదలో పడి ఉండి, మేము బాగానే ఉన్నామను కొంటాయి. కొన్ని క్షణాల తరువాత జాలరి వచ్చి వలను తీసినప్పుడు తాము మరణిస్తామన్న అవగాహన ఆ కూడా లేదు . మోక్షం గురించి ఏవిధమైన ఆకాంక్షలేదు. అందుచేతే ముముక్షత్వం లేకపోతే గురువు దొరికినా ప్రయోజనం ఉండదు. బంధంలో ఉన్న అవగాహన రావాలి',

'మంత్రోపదేశం' పొందటానికి ఆతురత చూపించాలి. వినయ భావంతో గురువు దగ్గరకు వెళ్ళాలి. భగవద్గీత లో ఈ విధంగా చెప్పబడింది.

" తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా |
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ||భగవద్గీత 4-34||

తత్వజ్ఞాని అయిన గురువు వద్దే ఈ జ్ఞానాన్ని సముపార్జించాలి . గురువు పాదాలకు ప్రణామం చేయడం, పరిప్రశ్న శుశ్రూశ తో జ్ఞానాన్ని పొందవచ్చు. గురువు సహాయం లేకుండా కూడా తత్వజ్ఞానం గడించవచ్చా. అయితే సాధారణ నియమానసారం గురువుద్వారా శిక్షణ పొందడమే సాధకునికి శ్రేయస్కరం, లేకపోతే అనేక సమయాలలో మార్గాన్ని మరచిపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం నుండి తనను తాను రక్షించు కోవడం కోసమే అనుభవజ్ఞుడైన గురువు కావాలి. గురువు ప్రవర్తనను విమర్శించకుండా, గురుని ఉపదేశానుసారం వ్యవహరిస్తూ ఆయన ఆదర్శంతో నిజ జీవితాన్ని నియంత్రించుకోవటమే శిశ్యుని మోక్షానికి ఉపాయం.
అంతరిక గురువు :- సాధనను స్థానంలో గురువు ఏవిధంగా ఉపదేశిస్తాడో అదే విధంగా మెలగుతూ ఆయనకు సేవ చేస్తూ, క్రమంగా తన లక్ష్యం వైపు పురోగామి అవ్వాలి. ఈ విధంగా చేయటం వల్ల మనస్సులో ఉన్న దురాలో చనలు అపవిత్రభావాలు క్రమంగా తొలగిపోతాయి. ఈ విధంగా వెళుతున్నపుడు మనస్సు సంపూర్ణంగా శుద్ధం, పవిత్రం అవుతుంది. అప్పుడే ఆ మనస్సు ఇష్టదేవత రూపంగా పరిణతి చెందుతుంది. బాహ్య గురువు యొక్క సహాయం అప్పుడు అవసరముండదు అంతరంగ నుండే యావత్తు ప్రేరణా లభిస్తుంది. అన్నీ ప్రశ్లకూ జవాబులు
దొరుకుతాయి. దీన్నే ' మనస్సే గురువు అనటం' అంటారు. అప్పుడే గురువు, శ్రీకృష్ణుడు, వైష్ణవుడు ఒక్కరే అవుతారు. శ్రీకృష్ణుడు అంటే ఇష్టదేవత. గురువంటే- ఇష్ట దేవతను పొందే మార్గంలో సహాయకుడు లేక ఉపదేశించేవాడు. వైష్ణవుడు అంటే సాధకుడు - అంటే ఉపదేశ ఆచరణకు ప్రయత్నిస్తున్నవాడు. సాధనా మార్గంలో పురోగమిస్తున్నప్పుడు, మనస్సు శుద్ధమై, ఎవరైతే సాధకుడో అతనే ఉపదేశించేవాడు (గురువు), ఇష్టదేవత అనే అవగాహన ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరిలోనూ ఈ గురుభావం సుప్తావస్థలో ఉంది. " అజ్ఞానేనావృతం జ్ఞానం" (గీత - 5.15)
మనస్సులోని మాలిన్యం వల్లనే ఆయన కప్పబడి ఉన్నాడు. మనస్సు శుద్ధమైనప్పుడు ఆయన (దైవం) ప్రకాశితుడవుతాడు. అందుచేత విమర్శనాత్మకమైన మనస్సు కావాలి.
కావున విషయ పదార్థాల వైపు ఇంద్రియాలు ఆకర్షింపబడటం స్వాభావికం . ఈ విషయ పదార్థాలు (భోగవస్తువులు) అనిత్యం. వాటి ద్వారా మనకు పారమార్థిక ఉన్నతి జరుగదు లేదా ఉన్నతికి అవి అడ్డంకులుగా అవుతాయి అని మనం విచారణ చేస్తే అపుడు వాటి పై ఆసక్తిక్రమం తగ్గుతుంది. ఆ ఆసక్తి పోతే జ్ఞానలాభానికై, ఆతురత ఎక్కువైతే అప్పుడు అరుణోదయ మవుతుంది. కొంత మంది నన్ను ' మీరే మాకోసం చేయండి' అని అడుగుతూ ఉంటారు. ఎవరూ మరొకరి కోసం దీన్ని చేయలేరు. తన సాధన తానే చేయాలి. 'ఉద్ధరే నాత్మ నాత్మానమ్' (గీత 6-5) అని గీతలో చెప్పబడినది. తన ఉద్ధరణ తానే చేసుకోవాలి.
చిత్తం పవిత్రం కానంత వరకే గురువు సహాయం చేయవచ్చు. చిత్తం పవిత్రం అయిన వెంటనే ఆంతరిక గురువు నెమ్మది నెమ్మదిగా ప్రకాశింప మొదలు పెడతాడు. అప్పుడు అన్ని సంశయాలు తీరి మన అజ్ఞాన గ్రంధి పటాపంచలు అవుతుంది
"భిద్యతే హృదయ గ్రంధి శ్చిద్యంతే సర్వసంశయాః" (ముండకోపనిషత్తు. 2:2.8)

నేను తరచుగా స్వామి శారదానందజీ మహారాజ్ కు నా సందేహాలను వ్యక్తం చేసేవాడిని. ఒకసారి నేనలా అడిగి నప్పుడు ఆయన ఇలా సమాధానం చెప్పారు. 'అన్ని విషయాలూ నన్ను అడగాలా ? నీలోపల నుండే వాటికి సమాధానం దొరుకుతుంది' శ్రీరామకృష్ణులు అనేవారు. "గురువు, కృష్ణ, వైష్ణవ,తీనేర్. దయాహోలో, ఏకేర్ దయా బీనే జీన్ చారె కారెగేలో "
(గురుగువు, కృష్ణుడు, వైష్ణవుల దయ వుంది. ఒకరి దయలేక జీవుడు నాశనం అయ్యాడు).
ఒకరు అంటే మనస్సు, మనస్సు శాంతించకపోతే అపరి శుద్ధ భావాలు తొలగక పోతే
వెయ్యి ఉపదేశాలు పొందినా ఏమి ప్రయోజన ముండదు.
మరలా ఒకరి గురువు కంటె ఇతర గురువులను భిన్నంగా చూడ కూడదు, " ఎవరయితే
నాకు గురువో ఆయన అందరికీ గురువే" ఈ విశాల దృక్పథం ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలి.
(సామాన్య మానవుడు గురువు కాలేడు. ఈశ్వరుని సంకల్పాను సారమే అన్నీ జరుగుతున్నాయని శ్రీ రామకృష్ణులు అనేవారు. ఆయనే మరలా కేవలం సచ్చిదానందమే గురువు. వేరే గురువు లేడు. ఆయన లేనిదే వేరే ఉపాయం లేదని ఆయనే భవసాగరాన్ని దాటించగల నావ అనేవారు.
అయితే మానవ గురువు జన్మ జన్మాంతరాలలో ఒకే వ్యక్తి అవుతారని ఏ నియమమూ
లేదు. కారణం ఆయనకు జనన, మరణాలు ఉన్నాయి. అయితే సాధకునిలో సాధన సంస్కారాలు
ఉంటాయి. అంటే గురూపదేశానుసారం సాధన చేసే సాధకుడు ఏ తత్త్వాన్ని కోరుకొంటాడో
ఆ సంస్కారాలు అలాగే వుండి పోతాయి. భవిష్యత్ జన్మలో ఆ సంస్కారాలతో అతడు జన్మిస్తాడు. ఈ విధంగా సాధకుడు క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో పురోగమిస్తాడు.
* బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే" అని గీతలో చెప్పబడినది. (గీత :7.19)
జ్ఞాన ప్రాప్తి:- అనేక జన్మలలో చేసిన సాధనతో సాధకుడు భగవంతుణ్ణి శరణాగతి పొందుతాడు. భగవత్ విషయాలను తెలిసిన సిద్ద గురువు దొరికినా సాధకుడు సాధన విషయంలో ఉత్సాహం చూపించక పోతే అతను సిద్ద గురువును పొంది ప్రయోజనం లేదు. ఉపనిషత్తులలో ఈ విధంగా చెప్పబడింది.
ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధాశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః
(కఠోపనిషత్తు 1.27)
శిష్యాచార్యుల విషయంలో దీన్ని చెప్పారు, ఆచార్యుడు " ఆశ్చర్యవ్యక్తి" ఆయన బ్రహ్మ విషయంలో ఉపదేశిస్తాడు. ఆయన ఆశ్చర్యుడు అంటే అసాధారణ వ్యక్తి, సామాన్యుడు కాడు, దుర్లభుడు. ఆయన బ్రహ్మ జ్ఞాన ఉపదేశాన్ని విని ఎవరయితే తత్త్వజ్ఞానాన్ని పొందుతారో ఆ శిష్యుడు 'కుశలుడై ' ఉండాలి 'కుశలుడు' అంటే (ప్రారదర్శి) - వస్తువు అంటే బ్రహ్మజ్ఞాన లాభాన్ని పొందగలిగే వ్యక్తి, గురూపదేశాన్ని హృదయపూర్వకంగా ఆచరించే ధారణ శక్తి అతనిలో ఉంది. ధారణాశక్తి ఉన్నటువంటి వ్యక్తి అయి వుండాలి. మరలా ' ఆశ్చర్యోజ్ఞాతా ' కుశలుడైన గురువు ద్వారా శిక్షితుడై తత్త్వజ్ఞానాన్ని పొందినవాడు. అటువంటి వ్యక్తి కూడా దుర్లభుడు. 'ఆశ్చర్యః' అంటే దుర్లభుడు, 'కుశల' అంటే ఆ ఉపదేశాన్ని స్వీకరించగల సమర్థుడని, తత్త్వజ్ఞాన హీనుడైన వ్యక్తి బోధిస్తే ఆ బోధ
" అంధేనైవ నీయమానా యథాంధాః "(కఠోపనిషత్తు) (1.2.5) ఒక గుడ్డివాడు మరొక గుడ్డివాడికి మార్గం చూపిస్తున్నట్లు అవుతుంది. ఎవరయితే బోధిస్తున్నారో అతను అంధుడు ఎవరయితే బోధని పొందుతున్నాడో అతనూ అంధుడే.

మరలా శిష్యుడు ప్రయోజకుడు కాకపోతే, సద్గురుని ఉపదేశాల్ని సరిగ్గా అవగాహన చేసుకోకపోతే ఆ సదుపదేశం, శుభాలను ఇవ్వకపోగా అశుభాలకు దారితీసే అవకాశం ఉంది . దానికి విరోచనుని విషయమే ఉదాహరణగా తీసికోవచ్చు. ఒకసారి ప్రజాపతి ఇలా చెప్పాడు.

" య ఆత్మా - సహత పాప్మా విజరో విమృత్యుర్

విశోకో విజిఘత్సో పిపాసః సత్యకామః సత్యసంకల్పః!

(చాందోగ్య ఉపనిషత్ 8.7.1)

ఆత్మ పాపరహితం, జననరహితం, మృత్యురహితం, శోకరహితం, క్షుధారహితం, దాహరహితం సత్యకామ, సత్య సంకల్పం,- అది సత్యకామం. సత్య సంకల్పమని ఎవరైతే తెలుసుకుంటారో వారు సమస్త కామాల్ని పొందుతారు . ఇంద్ర విరోచనులిద్దరూ సమిత్పాణులతో ఆధ్యాత్మిక విద్య కోసం పూజాపతి వద్దకు వెళ్ళారు. అక్కడ 32 సంవత్సరాలు బ్రహ్మచర్యాన్ని పాటించిన తరువాత గురువు వారిని ఇలా అడిగారు, " తమిచ్ఛంతా వవాస్తమితి' (చాందోగ్య ఉపనిషత్ 8.7.3)వారిద్దరూ ఆత్మ విద్య గురించి ప్రార్థించారు. ప్రజాపతి ఇలా ఉపదే శించాడు

య ఏషోక్షిణి పురుషో దృశ్యత్ ఏష ఆత్మేతి II

- నేత్రాలలో ఏ పురుషుడిని చూస్తున్నామో అతనే అత్మ. ఆయనే మరలా ఇలా చెప్పారు

"ఏ తదమృతమ్ అభయమే తద్ బ్రహ్మేతి"(చాం. ఉ. 8.7.4)

అమృతం, అభయమైంది, అదే బ్రహ్మం. ప్రజాపతి ఒక పాత్రను తీసికొని దానిని నీటితో నింపి ఇందులో ఏమి చూస్తున్నారని వాళ్ళను అడిగారు.

గోళ్ళు, జుట్టు అంతా చూస్తున్నాం' అన్నారు. ' గోళ్ళు, జుట్టు కత్తిరించుకొని మంచి వస్త్రాలు ధరించి మరలా చూడండి' అన్నాడు బ్రహ్మ. వారు అదే విధంగా చేసి ఇలా అన్నారు. 'సుందరం, పరిశుద్ధమైన మా దేహ బింబాలు చూస్తున్నాం.

ప్రజాపతి అన్నాడు " ఇదే అమరం, అభయమైన ఆత్మ, ఇదే బ్రహ్మ" అర్థం చేసుకున్నామని అనుకొని ఇద్దరు అనుకొని వెళ్ళిపోయారు కళ్ళలో ఏ పురుషుడు ఉన్నాడో - అంటే చైతన్యమైన పురుషుడు ఉన్నాడని చెప్పాలనుకున్నాడు పూజాపతి - అయితే ఇంద్ర విరోచనులకు ఆయన పరమార్థం బోధ పడలేదు. అర్థం చేసుకోలేదని గ్రహించిన ప్రజాపతి తనలో తాను నవ్వు కొన్నాడు. విరోచనుడు వెళ్ళిన వెంటనే 'కళ్ళల్లో మానవ దేహచ్చాయే పడింది. మరలా నీళ్ళలోనూ అలా ఉంది. అందుచేత ఈ భౌతిక దేహమే ఆత్మ ' అని నిర్ధారణకు వచ్చాడు. ఇహలోకంలో దేహ రూపమైన ఆత్మను తృప్తి పరచి సుఖంగా ఉంచితే స్వర్గలోక దేహం పొందవచ్చు అనుకున్నాడు. ఈ విద్యనే విరోచనుడు తిరిగి వచ్చి మీ స్వీయ దేహాలను సౌష్టవంగా పుష్టి చేసుకోండి. రోగాలను రానీయకండి. అప్పుడు మీరు అమృతులు, అభయులు అవుతారు' అని అసురులలో ప్రచారం చేశాడు. అయితే

ఇంద్రుడు మరో విధంగా విచారణ చేశాడు. అయితే ఇంద్రుడు " దేహం పరివర్తనం చెందిన వెంట వెంటనే ప్రతిబింబం పరివర్తనం చెందుతుంది. అందుచేతే దేహం, అత్మ అయ్యే అవకాశం లేదు. ఆత్మ అజరం (ముసలి తనం, మరణం లేనిది) అమరం, పరివర్తన రహితమైనది. ఇంద్రుడు

మరలా ప్రజాపతి వద్దకు వెళ్ళి తనకు (తత్త్వం) ఉపదేశించమని ప్రార్థించాడు. ఈ విధంగా ఇంద్రుడు ఆత్మజ్ఞానాన్ని పొంది దేవతల వద్దకు వెళ్ళాడు. విరోచనుడు ఆత్మజ్ఞాన లాభాన్ని పొందలేదు. అతడు అసురగణాల మధ్య ఉండి పోయాడు. అయోగ్యుడైన శిష్యుని అవస్థ ఇదే.

ఏదైనా విద్యా లాభాన్ని పొందాలంటే ఆ విద్యా లాభానికి అవసరమైన అర్హత ఉండాలి . గురుశిష్యుల మధ్య ఆత్మీయత, శ్రుద్ధాభావం ఉంటే, అతడు (గురువు) కరుణతో శిష్యునికి విద్యను బోధించి, ఉద్ధరించడానికి ప్రయత్నిస్తాడు. గీతలో

" శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః |
జ్ఞానం లబ్ధ్వా పరామ్ శాంతిమచిరేణాధిగచ్ఛతి ||భగవద్గీత 4-39||

శ్రద్ధావాన్ అంటే ఆర్థిక బుద్ధి సంపన్నుడు, సోమరితనం లేనివాడు, నిష్ఠావంతుడు, జితేంద్రియుడిన వ్యక్తి జ్ఞానం పొందటానికి సమర్థుడవుతాడు, ఈ జ్ఞానం పొందితే పరమశాంతి లభిస్తుంది. వెంటనే దీనికి భిన్నమైన వ్యక్తిని గూర్చి కూడా భగవద్గీతలో చెప్పబడింది.

అజ్ఞశ్చాశ్రద్ధదానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః

అజ్ఞానుడు, శ్రద్ధారహితుడూ, సంశయాత్ముడైన వ్యక్తి, వినాశాన్ని పొందుతాడు. సంశయాత్మునికి ఇహలోకం, పరలోకంలో కించిత్ సుఖం కూడా ఉండదు. శ్రద్ధ లేకుండా కేవలం తర్క విచారణ ద్వారా తత్వజ్ఞానం లభించదు. శ్రుతి ప్రకారం 'నైషాతర్కేన మతి రాపనేయా' (కఠోపనిషత్తు 1.9.9) హేతువాదం ద్వారా ఈ అత్మ జ్ఞానాన్ని పొందలేరు. మరలా న నరేణావరేణ ప్రోక్త ఏష సువిజ్ఞేయో బహుదా చిన్త్యమానః (కఠోపనిషత్తు 1.2.8) ప్రాపంచిక వాసనలున్న వ్యక్తికి ఉపదేశం ఇవ్వటం వలన ఫలితం ఉండదు. అందుచేత సద్గురువు యొక్క కరుణాపాత్రుడు అవ్వడానికి మనః పూర్వంకంగా యోగ్యతను సంపాదించడానికి ప్రయత్నించాలి. అన్నివైపుల నుంచి విచారణ చేసి చూస్తే ఉపనిషత్తులలోని శ్రోత్రియుడు, బ్రహ్మనిష్ఠుడైన గురువే ఆధ్యాత్మిక తృష్ణగల శిశ్యుణ్ణి సాధనా పథంలో గమ్యం చేర్చగల సమర్థుడు. మిగతా సామాన్య గురువులు పరిమితంగానే శిశ్యునికి సహాయం చేయగలరేమో గాని శిశ్యుని సాధనలో పరిపూర్ణతను పొందింపచేయలేరు.శ్రీ రామకృష్ణులు ప్రత్యక్ష శిశ్యులందరూ ఆయనను గురువుగాను, ఇష్టదేవతగాను భావించారు. దాన్ని అనుసరించే ఆయన (రామ కృష్ణ) సంప్రదాయంలో "గురువులు' ఎవరూ తమని గురువులుగా భావించుకోరు. వారు తమను శ్రీరామకృష్ణుల ఆధ్యాత్మిక ప్రవాహానికి వాహకులుగానే భావిస్తారు. ప్రతి సాధకుడూ స్పష్టంగా గ్రహించ వలసిందేమిటంటే, అతని సాధనానుష్ఠాన వేదాంతం ఉద్దేశం భగవల్లాభమే అని ! అది దుర్లభమే, అయితే అసాధ్యం మాత్రం కాదు. ఈ కారణంగా ధైర్యంతో గురువు సూచించిన సాధనా మార్గాన్ని తప్పక అనుష్టించాలి. అంతరిక సాధనల సాఫల్యత అనివార్యమే అయితే నిర్దిష్ట సమయంలోగా సాధన యొక్క పరిపూర్ణత్వం లభిస్తుందని చెప్పలేం. సాధకుడు అంతరిక సాధనపై నిర్భరం వేసి సాధనలు చేయాలి. ఈ విధంగా అంతరికంగా తీవ్ర వ్యాకులత ఉంటే భగవత్ కృపతో ఏదో ఒక రోజున సాధకుడు తప్పక గమ్యాన్ని చేరుకొంటాడు.

ఈ ఆంతరిక ప్రయత్నం ఎప్పుడూ నిష్ఫలం అవ్వదు. శ్రీకృష్ణుడు భగవద్గీతతో చెప్పినట్లు:"కౌంతేయ ప్రతి జానీహి న మే భక్తః ప్రణశ్యతి " (గీత9.31)

పై వాక్యంపై ప్రగాఢ విశ్వాసం ఉంచి ఆంతరికంగాప్రయత్నిస్తూ ఉండాలి. అప్పుడే గమ్యాన్ని (భగవత్ సాక్షాత్కారం) చేరుకోవడం సాధ్యం అవుతుంది. అనువాదం: స్వాసు.